కర్నూలు | నంద్యాల
వార్త
2 ఏప్రిల్, 2025 బుధవారం పేజీలు 4

## జిల్లాలో పెన్షన్ల పంపిణీ

**: పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 302 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.30 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని సాయిబాబా సంజీవ నగర్ లో అరుణ జ్యోతి, శంకరమ్మ లకు వితంతు పెన్షన్లు, దేవర్ల నరసింహులు, భీమక్క, లలితా బాయి, రాగప్ప లకు వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు... ఈ సందర్భంగా పెన్షన్ అందచేసే సమయంలో సర్వర్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?? టెక్నికల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... లబ్ధిదారులతో మాట్లాడుతూ పెన్షన్ లు సరైన సమయానికి ఇస్తున్నారా? ఉదయం ఏ సమయానికి ఇస్తున్నారు ? ఒకవేళ ఈ నెల మీరు పెన్షన్ తీసుకోకపోతే వచ్చే నెల రెండు పెన్షన్ లు కలిపి తీసుకోవచ్చు అని కలెక్టర్ పెన్షన్ దారులకు అని అవగాహన కల్పించారు. దేవర్ల నరసింహులకు వృద్ధాప్య పెన్షన్ ను అందచేస్తూ కలెక్టర్ వారి కుటుంబం, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నారు.. అతని ఇల్లు సరిగా లేకపోవడంతో ఇంటిని నిర్మించుకునేందుకు అతని నుండి దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయం సిబ్బందిని ఆదేశించారు... ఎవరికైనా ఇల్లు లేకపోయినా, గుడిసెలో ఉన్నా, ఇల్లు సరిగా లేకపోయినా, అలాంటి వారికి ఇల్లు మంజూరు చేసేందుకు దరఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు , కర్నూలు ఆర్డీవో



సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారులకు.. ప్రథమ ప్రాధాన్యత

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్ లబ్ధిదారులకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ప్రతినెల ఒకటవ తేదీననే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లను మంజూరు చేస్తున్నారని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని వడ్డెమాను గ్రామంలో మంగళవారం ఎన్టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో స్థానిక నాయకులతో కలియతిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందజేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తంతో పాటు లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తుందన్నారు. సాధ్యమైనంత వరకు నెల మొదటి రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొనడం వల్ల స్థానిక సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శర్మ, గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సత్యంరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, విజయుడు, వెంకటరాముడు, సున్నంపల్లి శ్రీనివాసులు, ప్రదీప్‌కుమార్, సురేంద్ర, జయపాల్, అధికారులు పాల్గొన్నారు.



## బై..బై.. మళ్లీ ఎప్పుడో..కలయిక..!

- ముగిసిన పదో తరగతి పరీక్షలు..
- కేరింతలు కొట్టిన విద్యార్థులు..
- హమ్మయ్య పరీక్షలు ముగిసాయి..
- కేంద్రాల వద్ద విద్యార్థుల నిరాశతో వీడ్కోలు..



**" ఐదేళ్ల పాటు ఒకే పాఠశాలలో, ఒకే తరగతిలో కలసి సాగారు.. ఇష్టపడి, కష్టపడి చదివారు.. స్నేహితులతో కలసి తిరిగారు.. తిట్టుకున్నారు.. కొట్టుకున్నారు.. అరుచుకున్నారు.. అలకలు, కులుకులు ఇలా ఎన్నో మధుర స్మృతులు.. తరగతి గదుల్లో మరెన్నో జ్ఞాపకాలు.. అవన్నీ నెమరువేసుకుంటూ ఒకరినొకరు వీడ్కోలు చెప్పకున్నారు.. పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిసాయి.. మధ్యాహ్నం పరీక్షలు పూర్తయి బయటకు రాగానే విద్యార్థులు ఖుషుషారుగాఆనందంగా కేరింతలు కొడుతూ ఒకరినొకరు ఆత్మీయతను పంచుకున్నారు.. కాగితాలు గాల్లోకి ఎగురువేస్తూ కేరింతలు కొట్టారు.. బై..బై.. మళ్లీ ఎప్పుడు కలుస్తాం అంటూ భారంగా సాగారు.."!**



**కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
పదో తరగతి పరీక్షలు మంగళవారంతో పూర్తయ్యాయి.. ఈ నెల 17వ తేదిన ప్రారంభమైన పరీక్షలు మంగళవారంతో ముగిసాయి.. జిల్లాలో 162 కేంద్రాలలో సుమారు 37,801 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు..ఒక్క విద్యార్థి కూడా మాల్ ప్రాక్టీస్ కింద నమోదు కాకపోవడం విశేషం..అయితే అక్కడక్కడ మాత్రం డీబర్ అయ్యారు..పోటీపడి మరీ డిబారు చేసారని అధికారులపై ఆరోపణలు వినిపించాయి.. ఇకపరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు తోటి విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు.. పదో తరగతి చివరి రోజు పరీక్ష రాసి బయటకి వచ్చిన విద్యార్థులను జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉంటున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల పీఆర్వోలు చుట్టుముట్టారు.. పది పాస్ అయితే ఇంటర్‌తమ కళాశాలలో చేరాలని, అంతేకాక ముందుగా చేరిన వారికి ఫీజు రాయితీ ఉంటుందని కరపత్రాలను పంచి ప్రచారం చేసుకున్నారు.. ఇక పరీక్షలు అనంతరం హాస్టల్స్ లో ఉంటు చదువు కుంటున్న విద్యార్థులు పెట్టెబేడా సర్దుకుని సొంత ఊళ్లకు బయలుదేరి వెళ్లారు.. దీంతో ఆర్టీసీ బస్టాండ్లు, ఆటోలు, ప్రధాన కూడళ్లు వాహనాలతో కిక్కిరిసి పోయాయి..దీంతో కాస్తా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది..పరీక్షలు ప్రశాంతగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

**పరీక్షలతో కలవరం.. భానుడి వేడితో సతమతం:**
ఒకవైపు భానుడి భగభగలు.. మరోవైపు పది పరీక్షలతో విద్యార్థులలో నెలకున్న కలవరం ఎట్టకేలకు వీడింది..మంగళవారంతో పది పరీక్షలు ముగియడంతో అటు పిల్లలు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.. 16 రోజుల నుంచి విద్యార్థులు పది పరీక్షలు రాస్తున్నారు.. చివరి రోజు పరీక్షలు రాసిన విద్యార్థులు బయటకు వచ్చి సంతోషంగా కేరింతలు కొట్టారు..ముఖ్యంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొంటూ కన్నీటితో వీడ్కోలు పలికారు.. ఇన్నాళ్లు కలిసి మెలసి ఉన్న స్నేహితులు దూరం అవుతుండడంతో బాధతో వీడ్కోలు పలుకుతున్న సన్నివేశం పలువురిని కలవరం పెట్టించింది.. వారి వారి గురువులను కలిసి సంతోషాన్ని, బాధను వ్యక్తం చేసి బై..బై.. అని చెప్పుకున్నారు..

**ఉన్నత చదువులు చదువుతా: నందిని, జంపాపురం..**



ఇన్నాళ్లు కలిసి మెలిసి ఉన్న స్నేహితులు దూరం అవుతున్నందుకు బాధగా ఉంది.. అయితే తల్లిదండ్రుల సహకారంతో, గురువుల ఆశీస్సులతో ఉన్నత చదువులు చదివి ఎంబిబిఎస్ చదివి దేశానికి, రాష్ట్రానికి తాను పుట్టిన గడ్డకు సేవ చేయాలనుకుంటున్నాను..

**ఇంజనీరు అవుతా: సోఫియా, జంపాపురం...**



ఇంజనీరు కావాలని నా కోరిక.. ఎంసెట్‌కు ప్రిపేర్ అయి మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివి ఇంజనీరు అయి పేదలకు మంచి సేవలు అందించేందుకు నా వంతు కృషి చేసి మా ఇంటి వారి కోరికను నెరవేరుస్తాను..

**పోలీసు అధికారి నవుతా: అంకిత, సజ్జలగుడ్డం..**



మహిళలకు అండగా ఉండి పేదవారికి న్యాయం జరిగేలా చూసేందుకు పోలీసు అధికారిని అవుతా..సమాజంలో మహిళలకు రక్షణగా నిలిచి వారికి అన్ని విధాలుగా సహకారం అందించి ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తా..

## పన్నుల వసూలులో వెనుకబడిన నంద్యాల మున్సిపాల్టీ..!

**- 5వస్థానం నుంచి 98వ స్థానంలో నిలిచిన నంద్యాల**
**- 15వ ఆర్థికసంఘం నిధుల మాటేమిటి?**




**నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో పన్నులు వసూలులో గతంలో నంద్యాల మున్సిపాల్టీది చరిత్ర. అయితే 5వ స్థానంలో ఉన్న నంద్యాల 98వ స్థానానికి చేరుకుని ఇంకోరకంగా చరిత్ర సృష్టించింది. గత వైకాపా హయాంలో వరుసగా 5వస్థానంలో నిలిచింది. గత ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత 98వ స్థానానికి చేరుకుంది. రాష్ట్రన్యాయశాఖ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ప్రాతినిథ్యం వహిస్తున్న నంద్యాల మీడియాపరంగా చివరిస్థానం, పన్నుల వసూళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 98వ స్థానంలో ఉండటం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 2024-2025 సంవత్సరానికి సంబంధించి ఇంటిపను ్నలు, ఖాళీస్థలాల పన్నులకు మార్చి31వరకు ప్రభుత్వం వడ్డీలో 50శాతం వెసులుబాటు కల్పించింది. అన్ని మున్సిపాల్టీల్లో పన్నుల వసూళ్లలో కొంత పురోగతి ఉంది. కొన్ని సంవత్సరాలుగా వినుకొండ పన్నుల వసూళ్లలో ప్రథమస్థానం పరంపర కొనసాగిస్తున్నది. నంద్యాల రాజకీయంగా, వ్యాపారపరంగా, వైద్యపరంగా, విద్యాపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత పన్నుల వసూళ్లలో నంద్యాల స్థానం దిగజారడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల తీరు ఇందుకు ప్రధాన కారణమని బాహాటంగా చెబుతున్నారు. నంద్యాలలో రూ.49.047 అసెస్‌మెంట్‌కు ప్రభుత్వం దాదాపు రూ.27కోట్లు వసూలు చేయాలని అంచనాలు తయారుచేసింది. నంద్యాల మున్సిపాల్టీలో రెండురోజుల క్రితం వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.19.65కోట్లలక్షలు పన్నుల రూపంలో వసూలైంది. ప్రభుత్వ నిబంధనల మేరకు పన్నుల గ్రేడింగ్‌ను దృష్టిలో పెట్టుకుంటే నంద్యాలకు 15వ ఆర్థికసంఘం నిధులు వచ్చే అవకాశం లేదు. గతంలో పనిచేసిన మున్సిపల్ కమీషనర్లు, రెవెన్యూ అధికారులు మూకుమ్మడిగా పన్నుల వసూళ్లపై దృష్టి సారించేవారు. ప్రస్తుతం కేవలం సిబ్బంది మాత్రమే వసూలు చేస్తుండటంతో పూర్తిస్థాయిలో పన్నులు వసూలు కాలేదు. మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న నంద్యాలలో పన్నుల వసూళ్లలో వెనుకబడిపోవడం గమనార్హం. ప్రభుత్వ గ్రేడింగ్ పట్టికను పరిశీలిస్తే వాస్తవులు వెల్లడవుతాయి. మరో వైపు పన్నులు ఏ మేరకు వసూలు చేయాలి, వసూలు చేసింది ఎంతమేరకు, బకాయిలు ఎవరెవరు చెల్లించాలి అంతా రహస్యమే. పన్నులు వసూళ్లలో ఇతర కోణాలు ఏమైనా దాగి ఉన్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా నంద్యాల మున్సిపాల్టీ పన్నుల వసూళ్లలో వెనుకబాటులో ఎవరి నిర్ల క్ష్యం ఏమేరకు అన్నది బాధ్యులైన ప్రతి ఒక్కరు ఆత్మపరిశీలన చేసుకోవలసిన విషయం. గతంలో ఎందుకు ముందున్నాం, ప్రస్తుతం ఎందుకు వెనుకబడిపోయామన్నది కారణాలను అన్వేషించి పన్నులవసూళ్లలో నంద్యాలకు పూర్వవైభవం తెచ్చేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని మున్సిపాల్టీ పరిధిలోని ప్రజలు సూచిస్తున్నారు.

## జిల్లా వృద్ధిరేటు 15శాతం సాధించేలా ప్రణాళిక రూపొందించండి

**- జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్**

**నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి**
ఈ ఆర్థిక సంవత ్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15శాతం వృద్ధిరేటు సాధించేలా కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాలులో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్థూలజాతీయోత్పత్తి 15శాతం వృద్ధిరేటుపై జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమీక్షలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్రముఖ్యమంత్రి జిల్లా అభివృది ్ధకి 15శాతం వృద్ధిరేటు లక్ష్యంతో ముందుసాగాలని సూచించారన్నారు. గత సంవత్సరం జిల్లా ్రగ్రాస్ డ్రిస్టిక్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌గా 43.630కోట్లగా ఉందని, ఈ ఏడాది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన, పాడిపరిశ్రమ, చేపలపెంపకం, తదితర రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధికలాభం వచ్చేలా దృష్టిసారించాలన్నారు. కేంద్రప్రభుత్వ పథకాల్లో చాలావరకు 60:40 నిష్పత్తిలో ఉంటాయని, సంబంధిత అంశాల్లో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సాయిల్ హెల్త్‌కార్డ్స్, డ్రిప్ ఇరిగేషన్‌పై దృష్టి సారిఇంచాలన్నారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండ రెండురకాల పంటలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి అనివార్యకారణాల వల్ల పశుసంపద మృత్యువాతపడితే రైతులు ఇబ్బంది పడకుండ సంబంధిత నష్టానికి బీమాసదుపాయంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడిపశువులు అన్నింటికి వ్యాక్సినేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాడిపరిశ్రమను పెంచేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ జిలా ్లలో అధికశాతం ఉద్యాన పంటల విస్తరనతోపాటు సోయాబీన్, పండ్లతోటల అభివృద్ధిచేస్తే వృద్ధిరేటు శాతంపెంచే అవకాశము ఉంటుందన్నారు. జిల్లా ్లలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల కోవెలకుంట్ల మండలాల్లో ఒకే పంటకు పరిమితం కాకుండ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. సాగునీటి కాలువల ద్వారా పారే నీటిని అవసరం లేకున్నా పంటలకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో కార్బన్ పరిమాణం తగ్గి ఆల్కనిటీ శాతం పెరుగడం వల్ల దిగుబడి తగ్గి రైతులు ఒకేరకం విత్తనం వేసిన పండిన



పంటలో వ్యత్యాసం వస్తుందన్నారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రైతులు, పశుగ్రాస పెంపకంపై దృష్టిసారించాలని ఆదేశించారన్నారు. జిల్లాలో వేసవి కాలంలో నీటిఎద్దడిలేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పనులకు వచ్చే వేతనదారులతో అన్ని ఫారంపాండ్స్ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. సమ్మర్ యాక్షన్‌ప్లానుకు సంబంధించి జిల్లాలో ఉన్న 13సమ్మర్‌స్టోరేజి ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, వేసవి కాలంలో నీటిఎద్దడి లేకుండ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఇంచార్జి అధికారి ఆదేశించారు.

## నమస్తే..మేడం..!



- డోన్ నియోజకవర్గంలో 'మేడం' అంటే ఇప్పుడు ట్రెండింగ్ నేం
- 'హలో...మేడం' అంటూ హడలెత్తిపోతున్న వైన్‌షాప్ డీలర్లు
- ముఖ్యమంత్రి 'చంద్రబాబు' ఆదేశాలు సైతం ఇక్కడ 'తూచ్'
- డబ్బులిచ్చి పోస్టింగ్‌కు వచ్చా... ఎవరేం చేస్కోలేరంటూ 'రచ్చ'
- ఆమె పేరుచెప్తేనే తలలుపట్టుకుంటున్న పొలిటికల్,వైన్ డీలర్లు
- ఎక్సైజ్‌కు మూమూళ్లు 'కొన్నేళ్ళనాటిది' అతిక్రమణ చేయలేరు
- బెల్ట్‌వున్నా..లేకున్నా...మాకేంటి..ఇచ్చేది ఇవ్వాల్సిందేనంటూ హుకుం

**ఇప్పుడు డోన్ నియోజకవర్గంలో ప్రధానంగా అందరినోటా ట్రెండింగ్ అవుతున్న పేరు అది... అక్కడినుంచి ఫోన్ వచ్చిందంటే చాలు 'హలో...మేడం' అంటూ చేతులు వణికిపోవాల్సిందే... మామూళ్ళు అడిగేందుకు సమయపాలనే లేదు...రాత్రింపగళ్లు సైతం రౌండ్ ద క్లాక్ మొబైల్స్ రింగ్ అవుతూనే వుంటాయి. ఎప్పుడు, ఏ క్షణాన రింగ్ వచ్చినా అవతలినుంచి హూంకరింప్ తప్పదు...అడిగినంత ఇవ్వాల్సిందే..చెప్పినంతా చేయాల్సిందే... ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పున్న నీతివాఖ్యాలు ఇక్కడ నీటిమీద బుడగలే... ఒకవేళ్ళ ఎవరైనా సిఎం మాటలను ఆమె ముందు ప్రస్తావిస్తే అంతేసంగతులు. రూల్స్ అప్పటికప్పుడు ఆమెనుంచి తయారవుతాయ్. మేడం చెప్పిందే రూల్...ఆమె చేసిందే 'కరెక్ట్' అన్నరీతిలో దబాయింపు సైతం వుంటుంది. అన్నీ సక్రమంగానే ఉండి వ్యాపార్చాలు చేస్తున్నామంటే కుదరదు...ఎన్నో ఏళ్ళనుంటి దశాబ్దాలకాలంగా వస్తున్న మామూళ్ళ సాంప్రదాయానికి తిలోదకాలు ఇస్తామంటే ఓర్చుకునేదిలేదు... మేం చెప్పినట్టు వింటేనే షాప్‌లు నడుస్తాయ్...లేదంటే షెట్టర్లు వేసుకుని వెళ్లిపోండి అంటూ హూంకరింపు...ఇంతటి గట్స్ ఉన్న మామూళ్ళ మేడం డోన్ నియోజకవర్గంలోని ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రధానమైన పోస్ట్‌లో కొనసాగుతుంది. ఆ మేడం చేస్తున్న నిర్వాకంపై నెలసరి మూమూళ్ళపై, దినసరి పెత్తనంపై 'ప్రభాతవార్త' అందిస్తోన్న ప్రత్యేక కథనం.**

**డోన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**
పేరుకే మేడం...పెత్తనంలో మాత్రం 'బిగ్‌బాస్':
డోన్ నియోజకవర్గంలో ప్రధానమైన రెండు డిపార్ ్టమెంట్లలో ముఖ్యమైన పోస్టుల్లో మేడంలు కొనసాగుతున్నారు. ఒకటి రెవిన్యూశాఖలోనూ, రెండోది ఎక్సైజ్ శాఖలో 'కీ' పోస్ ్టల్లో కొనసాగుతున్నారు. ఎక్సైజ్‌శాఖలో విదులను నిర్వహించే ఆ మేడం అంటే మాత్రం వైన్ షాప్ డీలర్లు హడలెత్తిపోతున్నారు. దుకాణాలకు అప్లికేషన్లు పెట్టే సమయంలో మాత్రం 'ఆ మేడం... ఏమం చేసుకుంటుంది లే' అనుకున్నారు... అయితే తీరా వ్యాపారంలోకి అడుగుపెట్టిన తర్వాత డీలర్లందరికి అర్థమైంది ఏమంటే పేరుకు మాత్రమే ఆమె మేడం...పెత్తనం చేయడంలో, మామూళ్ళను గుంజడంలో మాత్రం 'బిగ్ బాస్' అంటూ వైన్ డీలర్లే నోరు పారేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆదేశాలు సైతం ఇక్కడ తూచ్ మనాల్సిందే... ఈమె చెప్పింది ఇక్కడ అమలు చేయాల్సిందే.. లేదంటే మేడం పిలుస్తుందంటూ కానిస్టేబుల్స్ ఉదయాన్నే వైన్ డీలర్‌ల ఇంటివద్ద ప్రత్యక్షమవడం సర్వసాధారణమైపోయింది.

**మాకిచ్చేది ఇవ్వాల్సిందే...బెల్ట్‌తో మాకు పనేంటి:**
సాదారణంగా రూల్స్ ప్రకారం మద్యం షాపులను నిర్వహిస్తే అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిన అవసరం వుండదు. ఎంఆర్‌పి కంటే...

• వివరాలు 2లో

## భార్యపై.. దాడిచేసిన భర్త..!



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**
మండలంలోని అగ్రహారం గ్రామంలో తప్ప తాగి భార్య కవితపై భర్త ఈరన్న మంగళవారం సాయంత్రం గొడ్డలితో దాడిచేయగా తీవ్రంగా గాయపడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు .. . అగ్రహారం గ్రామసమీపంలోని డాబా నిర్వాహిస్తున్న కవిత, ఈరన్న దంపతులు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కొంత కాలంగా ఈరన్న తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడుతుండే వాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం తప్పతాగి వచ్చి విక్షచణ రహితంగా గొడ్డలితో దాడిచేశాడు. స్థానికులు అడ్డుకుని దేహశుద్ది చేసిన పోలీసులకు అప్పగించారు. గాయపడిన కవితను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.






# ఇద్దరే..ఇద్దరు..!

- ద్వితీయ ఇంటర్ తరగతులు ప్రారంభం..
- కళాశాలకు హాజరు కాని విద్యార్థులు..
- లెక్చరర్లు వచ్చారు..పిల్లలు ఇద్దరే హాజరు..
- వెను తిరిగిన మధ్యాహ్న భోజన నిర్వహకులు..

**కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియెట్ చదువులను బలోపేతం చేసేందుకు గానూ ఏప్రిల్ 1వ తేది నుండి ద్వితీయ ఇంటర్ తరగతులను ప్రారంభించాలనిఆదేశాలు జారీ చేసింది.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఇంటర్ విద్యార్థులకు ఒకటవ తేది నుండే పాఠాలు చెప్పాలని సూచనలు చేసారు..దీంతో ఏప్రిల్ 1వ తేది అయిన మంగళవారం కోసిగి ప్రభుత ్వ జూనియర్ కళాశాలకు ఇద్దరంటే ఇద్దరే వచ్చి తొలిబోణి చేసారు..ఇంటర్మీడియెట్ పబ్లిక్‌పరీక్షలు అయిపోయి 10రోజులు అయ్యాయి..అయితే ఈవిద్యాసంవత్సరంలో మొదటి ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థు లను ఏప్రిల్1 నుండే ద్వితీయ ఇంటర్మీడియెట్‌లోకి చేర్చుకుని ముందుగానే పాఠాలు చెప్పే విధంగా ప్రభుత్వ కళాశాలలను తెరిచారు.. అయితే మంగళవారం తెరిచిన కళాశాలకుసంబంధించి లెక్చరర్లు కొంతమంది వచ్చారు.. కానీ కళాశాలకు మాత్రం ఇద్దరే వచ్చారు.. వచ్చిన ఈ ఇద్దరికి లెక్చరర్లు పాఠాలు చెప్పారు.. కాగా కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనంకు సంబందించి కళాశాల తెరిచినప్పటి నుండి వంట నిర్వహకులు భోజన పదార్థాలనుసిద్ధం చేసుకున్నారు..ఎంత మంది కళాశాలకు వస్తారో వచ్చిన తరువాత భోజనం చేయవచ్చని వంట నిర్వహకులు ఎదురు చూడ సాగారు.. కళాశాలలోద్వితీయ సంవత్సరంకు వెళి ్లన వారు దాదాపు 170 విద్యార్థులున్నారు..అయితే వీరందరికి భోజనం చేసేందుకు నిర్వహకులు సిద్ధం కాగా మధ్యాహ్నంవరకు కూడా ఇద్దరు తప్ప ఎవరు రాకపోవడంతో వంట నిర్వహకులు వెనుతిరిగి వెళ్లారు..అయితే పరీక్షల చివరి సమయంలో విద్యాశాఖ మంత్రి ఇంటర్‌విద్యార్థులకు ఏప్రిల్ 1 నుండే పాఠాలు చెప్పాలని సూచించినప్పటికి విద్యార్థులు మాత్రం హాజరు కాలేకపోతున్నారు.. దీంతో సరైన సమాచారం గానీ,విద్యార్థులకు అవగాహన కల్పించడంలో లెక్చరర్ల పాత్రగానీ సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది..దీంతో ఇక్కడ ఇంటర్ చదువులు అబాసు పాలవుతున్నాయి..దీనికి తోడు పరీక్షలు అయిపోయిన వెంటనే విద్యార్థులు ఎక్కడెక్కడికో టూర్ల ్లకు గానీ,దూరంగా ఉండే వారి బంధువుల ఇళ ్లకు గానీ వెళ్లినట్లు తెలుస్తోంది..దీంతో కళాశాలకు విద్యార్థులు హాజరుకాలేకపోతున్నట్లు సమాచారం.. ఏది ఏమైన విద్యార్థులను కళాశాలలకు రప్పించాలంటేలెక్చరర్లకు అంతుచిక్కని వ్యవహారంగా మారిందని చెప్పవచ్చు..

## వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణి

**తుగ్గలి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో మండల టిడిపి ఉపాధ్యాక్షులు వెంకటరాముడు చౌదరి, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణి చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమలింగప్ప, మల్లయ్య, మద్దిలేటి, వనమాల ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఇస్మాయిల్, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల బలోపేతానికి ఇది సమయం

-ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరావు

**రుద్రవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రైవేటు కళాశాలల తరహాలో ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయడానికి ఇదిమంచి సమయమని రుద్రవరం ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు తెలిపారు. రుద్రవరం ఆదర్శపాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర తరగతులు ప్రభుత్వం అధికారికంగా మంగళవారం నుంచి ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల కూడ ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నదన్నారు. ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం తరగతులను ప్రారంభించాలనుకున్నది మంచి నిర్ణయమని అన్నారు. ప్రారంభమైన తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం కిరణ ్కుమార్, సుధాకరబాబు, జో ్యత్స్న, పి.డి.శ్రీనివాసులు, చవాన్, విజయలక్ష్మి, జ్యోతిప్రియ, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గడివేములలో భారీ ట్రాఫిక్ జామ్

**గడివేముల, ఏప్రిల్01, ప్రభాతవార్త;** మూల పెద్దమ్మ జాతర కావడంతో మంగళవారం జిల్లా నలుమూలల నుంచి గడివేముల మూల పెద్దమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పాత బస్టాండు, పాత బస్టాండు సర్కిల్‌లో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనాలు ఎక్కడికికి అక్కడే నిలిచిపోయాయి. గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, పోలీసు సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## వెల్దుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**వెల్దుర్తి,మార్చి31,ప్రభాతవార్త**

ముస్లిం సోదరులు 30 రోజుల పాటు రంజాన్ మాసంలో చేసిన కఠిన ఉపవాసదీక్షలు ఆదివారం పూర్తి కాగా నెలవంక చూశారు.దీంతో మండలంలోని ముస్లిం సోదరులు ఆయా గ్రామాల్లోని ఈద్గాల్లో రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌ను చిన్నారులను మొదలుకొని యువత,వృద్ధుల దా కా అందరు ముస్లిం మతపెద్దలను అనుసరించి చదువుకున్నారు.జకాత్,ఫిత్రా,సదఖాను పండుగకు ముందే పేదలకు అందించారు.నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు చేతులు కలుపుకోని ఆలింగనం చేసుకోని ఈద్‌ముబారక్ శుభాకంక్షలు అని చెప్పుకున్నారు.ముస్లిం సోదరులు మహమ్మద్‌ప్రవక్త అడుగుజాడల్లో నడవలాని గురువులు భోదించారు.కఠిన ఉపవాసదీక్షలు నియమనిష్టలకు ప్రతీక రంజాన్ అన్నారు.నిష్టతో అల్లాను వరం అడిగితే తప్పక తీరుతుందన్నారు.యువత దైవచింతన,పాప భీతి కలిగి,పెద్దల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు.కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవాలని మీకు అంతా మంచే జరుగుతుందని యువతకు గురువులు సూచించారు.స్త్రీలను గౌరవించాలని దురలవాట్లకు దూరంగా ఉండి జీవనం సాగించాలన్నారు.పరమత సహనం పాటించాలన్నారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన డోన్ వైపున ఉన్న ఈద్గాలో,పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం రోడ్‌లో ఉన్న ఈద్గా మస్‌జిద్‌లో ఈదుల్‌ఫితర్ నమాజ్‌ను ముస్లిం సోదరులు చదువుకున్నారు.అందుకే ఈ మాసాన్ని వరాల మాసం అంటారన్నారు.అదేవిధంగా మండలంలోని రామళ్లకోట, పుల్లగుమ్మి, బుక్కాపురం, కలుగోట్ల, ఎల్.నగరం, గోవర్ధనగిరి,బొమ్మిరెడ్డిపల్లి,నర్సాపురం,నార్లాపురం తదితర గ్రామాలలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు నమాజ్‌లు చేసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై అశోక్ పోలీసు సిబ్బందితో ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

## హోరా హోరీగా బండలాగుడు పోటీలు

**కొత్తపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః** ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని కొక్కెరంచ గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయం తరుపున మంగళవారం నిర్వహించిన అంతర్‌రాష్ట్ర బండలాగుడు పోటీలు హోరాహోరీగా గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపోటీల్లో పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన చిన్న చెన్నయ్యకు చెందిన వృషభాలు 3544 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.20 వేలు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా మిడుతూరు మండలం రోళ్ళపాడు గ్రామానికి చెందిన దాతిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వృషభాలు 3054 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.15 వేలు, కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బాపనపల్లి గ్రామం మౌలాలి వృషభాలు 3 వేల అడుగులు లాగి 3వ బహుమతి రూ.10 వేలు, కొత్తపల్లి మండలం కొక్కెరంచ గ్రామానికి చెందిన నాగశేషన్న, పగిడ్యాల మండలం నెహ్రు గ్రామానికి చెందిన వడ్డె రవికుమార్‌ల వృషభాలు రూ.2881 అడుగులు లాగి నాల్గ ్వ బహుమతి రూ.7 వేలు దక్కించుకున్నాయి. బండిఆత్మకూరు మండలం శింగవరం గ్రామానికి చెందిన జమాల్ బాషా, ఎస్ మస్తాన్‌ల వృషభాలు 2876 అడుగులు లాగి 5వ బహుమతి రూ.5 వేలు, సంజామల మండలం నొస ్ంం గ్రామానికి చెందిన కొణిదేల హరినాధ్‌రెడ్డి వృషభాలు 2849 అడుగులు లాగి 6వ బహుమతి రూ.4 వేలు, గడివేముల మండలం పెసరాయి గ్రామం గిత్తా నాగేశ్వర్‌రావుకు చెందిన వృషభాలు 2700 అడుగులు లాగి 7వ బహుమతి రూ.2,500లు, ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం బలిమేపల్లె గ్రామానికి చెందిన వెంకట చైతన్యకుమార్‌ల వృషభాలు 2700 అడుగులు లాగి 8వ బహుమతి రూ.2,500లు దక్కించుకున్నాయి. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్పీటీసి సభ్యుడు సోమల సుధాకర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు రవీంధ్రారెడ్డి, జయరాంలు పాల్గొన్నారు.

## గుంటుపల్లి ఫించన్ పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న అధికారి

**-ఇంటింటి వద్ద పించన్ పంపిణీ చేయకుండా లింగమయ్యకట్ట వద్ద పంపిణీ చేస్తున్న ఓ అధికారి...**

**వెల్దుర్తి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** మండలంలోని గుంటుపల్లి గ్రామంలో మంగళవారం ఫించన్‌ల పంపిణీలో ఓ అధికారి నిర్లక్ష్యం వహిసు ్తన్నాడని గ్రామపెద్దలు,తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాపట్లలో లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఫించన్‌లు పంపిణీ చేస్తుంటే ఇక్కడ మాత్రం ఓ అధికారి గ్రామంలోని లింగమయ్య కట్ట వద్దే ఫించన్‌లను పంపిణీ చేస్తున్నారు.దీంతో లబ్దిదారుల్లో వృద్ధులు,వికలాంగులు,నడవలేని స్థితిలో ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు మీ ఇంటి వద్దకే ఫించన్‌లను అధికారులు పంపిణీ చేస్తారని చెప్తుంటే ఈ అధికారి మాత్రం అలా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడన్నారు.తమ గ్రామంలో ముగ్గురు అధికారులు ఫించన్‌లను పంపిణీ చేసేందుకు వచ్చారని వారిలో ఇద్దరు ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు ఫించన్‌లు అందిస్తున్నారన్నారు.ఈ అధికారి మాత్రం తనకు నచ్చిన విధంగా ఒకేచోట ఉండి ఫించన్‌లను పంపిణీ చేయడం ఏమిటని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని లబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## మూగజీవాలకు దాహాం తీర్చేందుకే ఈ నీటి తొట్టిల నిర్మాణం

– జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు

– వెల్దుర్తి,నార్లాపురంలో నీటి తొట్టిల నిర్మాణాలకు భూమి పూజ చేసిన తెదేపా నాయకులు..

**వెల్దుర్తి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** మూగజీవాలకు దాహం తీర్చేందుకే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నీటి తొట్టిల నిర్మాణాలు చేపడుతున్నామని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు.మండలంలోని నార్లాపురం గ్రామంలో ఆయన డ్వామా పిడి వెంకటరమణయ్యతో కలిసి మంగళవారం నీటి ట్యాంకుల వద్ద నీటి తొట్టిల నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.పలుగు పార చేత పట్టుకొని ఆయన త్రవ్వకాలు చేశారు.ఈ సందర్భంగా డ్వామా పిడి వెంకటరమణయ్య మాట్లాడుతూ మండలానికి 21 నీటి తొట్టిలు మంజూరు అయ్యాయని త్వరలోనే వీటి నిర్మాణాలను ఎంఎన్‌ఆర్‌ఇజియస్ నిధులతో నిర్మాణాలు చేపట ్టనున్నామన్నారు.అదేవిధంగా వెల్దుర్తి పట్టణ సమీపంలో మాజీ ఎంపిపి,తెదేపా నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ సైతం నీటి తొట్టిల నిర్మాణానికి ఎంఎన్‌ఆర్‌ఇజియస్ అధికారులతో కలిసి భూమి పూజ చేశారు.తెదేపా కూటమి ప్రభుత్వంలో నోరు లేని మూగజీవాలకు వేసవి తాపం తీర్చేందుకు వీటి నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి,తెదేపా నాయకులు లక్ష్మీరెడ్డి,జయరాముడు, సూరి,నాగరాజు,ఏపిఓ లక్ష్మన్న,ఇసి ఫృద్వీరాజ్,టిఏలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం

**నందికొట్కూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** ఎండల వేడిమి తీవ్రతరం కావడంతో జనసేన పార్టీ నాయకులు పట్టణంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డిప్యూటి పవన్ కళ్యాణ్‌విలువలతో కూడిన సేవా రాజకీయాలను స్పూర్తిగా తీసుకొని జనసేనాని బాటలో సమాజానికి తమ వంతు భాధ్యతగా ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ షేక్ అర్షద్, జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ థియేటర్స్ అధినేత ఎం.రామిరెడ్డి, బాలరాజు, సతీష్,రాము, రమణ,మహబూబ్‌బాషా, కిషోర్, వినోద్, సలాం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు

-సాంఘీకశాస్త్రం పరీక్షకు 248 మంది విద్యార్థులు హాజరు

**కొత్తపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః** మార్చి నెల 17వ తేది నుండి జరుగుతున్న పదవతరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. పరీక్షల్లో చివరి రోజు అయిన సాంఘీశాస్త్రం పరీక్షకు 248 మంది విద్యార్థులు హాజరయ్యారు. కొత్తపల్లి పరీక్ష కేంద్రం నందు 171 మంది విద్యార్థులకు గాను 168 మంది విద్యార్థులు హాజరవ్వగా ముగ్గురు గైర్హాజరయ్యారని పరీక్ష నిర్వహణ అధికారి వెంకటరమణాచారి తెలిపారు. గోకవరం పరీక్షా కేంద్రం నందు 87 మంది విద్యార్థులు హాజరవాల్సి ఉండగా 80 మంది విద్యార్థులు హాజరయ్యారని 7 మంది విదా ్యర్థులు గైర్హాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ వెంకటశివుడు వెల్లడించారు. రెండు పరీక్షా కేంద్రాలకు గాను 258 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**ఆస్పరి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపి రైతు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి రైతు సంఘం ధ్వర్యంలో రైతుల జీపు జతరను ఆస్పరి, దేవనకొండ మండలాలో నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆయన మాట్లాడుతు పచ్చిమిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయానికి పార్లమెంట్లో ప్రత్యేకక చట్టం తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసి ఎమ్మెస్ స్వామినాథ్ కమిటీ సిఫారసులలో అమలు పరచాలని తెలిపారు.50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు ప్రభుత్వం రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 4వ తేదీన కర్నూలులో జరుగు జాతీయయ రైతు మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బడేసాహెబ్, రంగన్న,కృష్ణమూర్తి,రంగప్ప,ఉరుకుందప్ప,రాజా,లక్ష్మన్న, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర దుకాణ అనుభవ లక్ష్యాల సాధనకు కృషి

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః** తమ వ్యాపార విస్తరణ పెంపొందించుకునేందుకు నిరంతర దుకాణ అనుభవ లక్ష్యాల సాధనకు కృషిచేస్తున్నామని అమెజాన్ ప్రెస్ ఇండియా డైరెక్టర్ శ్రీరామ్ పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ టియర్ 2,3 పట్టణ నగరాలు అంతకుమించి చేరుకునేందుకు విస్తరించేందుకు మరింత అనుభూతిని ఇచ్చిందన్నారు. పోటీతత్వ ధరలు, కస్టమర్లు ఉన్నతమైన నాణ్యత ప్రమాణాలు కలిగిన కిరాణా సరుకులు పొదేలా వారి ఇంటివద్దకు సౌకర్యవంతంగా అందించడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. చిత్తూ ్తరు, విజయవాడ వంటి ఎన్నో పట్టణాలకు తమ యొక్క విస్తరణ ద్వారా కొత్త కస్టమర్లు అమెజాన్ ప్రెష్ విక్రతలు, బ్యాంకు భాగస్వాముల నుండి గొప ్ప ఆదాలు ఉత్తేజ భరితమైన డీల్స్‌ను అందిస్తూనే తమ వారపు నెలవారి కిరాణా బాస్కెట్లను రూపొందించుకోవడం అని అర్థం అన్నారు. ఈవిస్తరణ అనేది దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం అన్‌లైన్ కిరాణషాపింగ్ అనుభవాన్ని పూర్తి మార్చడానికి తాము సిద్దంగా ఉన్నామమని ఆయన స్పష్టం చేశారు.

## బ్యాంక్‌లలో తీసుకున్న ఋణలను మాఫీ చేయాలి

**పత్తికొండ, ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** రైతులు బ్యాంక్‌లలో తీసుకున్న ఋణాలను వెంటనే మాఫీ చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జీపు జాతను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 4వ తేదీన కర్నూలు జరిగే జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్వి రాజాసాహెబ్, ఏపి రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి సురేంద్రకుమార్, గౌరవ అధ్యక్షులు కారన్న, మండల కార్యదర్శి సిద్దలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి:సిపిఎం లిబరేషన్

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి మండలాలను కరువు మ మండలాలుగా గురి ంచాలని సిపిఐ ఎంఎలల్ లిబరేషన్ ఆలూరు నియోజకవర్గ కమిటీ బోయమునిస్వామి ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండు చేశారు. కర్నూలు జిల్లాలో 9 మండలాలను కరువు మండలాలుగా గుర్తించిన ప్రభుత్వం ఈ మూడు మండలాలను పరిగణలోనికి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ఈ మూడు మండలాల్లో ఉపాధిహామీపథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గ్రామీణ పనిచేసిన కూలీలకు 8 వారాల డబ్బులు ఖాతాలో జమ చేయాలన్నారు. పనిచేసే ఉపాధి కూలీలకు మజ్జిగ సౌకర్యం కల్పించాలన్నారు. విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లించాలన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానిక ప్రత్యేక పథకాలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ఈ అంశాలపై స్పందించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరి ంచారు. చివరగా భారీస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - ఫ్యాప్టో

**బనగానపల్లె, ఏప్రిల్1, ప్రభాతవార్త:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అని ్న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన డిమాండ్ల సాధనకై తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బనగానపల్లె ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎం.మధుసూదన్‌రావు, మాధవస్వామి, సత్యప్రకాష్, శ్రీనివాసరెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఏప్రిల్ 2వ తేదిన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమస్యల పరిష్కారం కొరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సీపీఎఫ్, జీపీఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం బకాయిపడ్డ మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలి, ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, పీఆర్సీ కమిషన్ నియమించుట ఆలస్యమైతే వెంటనే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, 2004 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్రం అమలుపరిచిన జీవో నంబర్ 57ను అమలు చేసి వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇంగ్లీష్ మాధ్యమంతోపాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్యమాలను కొనసాగించాలని, పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 11వ పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వం పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన 72,73,74 జీవోలను అమలు చేయాలని సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణుడు, ప్రతాప్, పోలియ నాయక్, మల్లికార్జున, శేఖర్, రామస్వామి, రామకృష్ణ, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు

**కొత్తపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః**

ఉద్యోగ రిత్యా నిబద్దతతోనే పనిచేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆత్మకూరు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న ఎస్ఐ కేశవను సన్మానించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రజల పట్ల స్నేహాభావంతో నడుచుకోవడం, విధుల పట్ల నిబద్దతతో పనిచేయడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం అన్నారు. ఎక్కడ పనిచేసినా తోటి ఉద్యోగులతో నేరాల నిర్మూలనకు కృషిచేయాలన్నారు. అనంతరం ఎస్ఐ కేశవను దుష్‌శాలువ బహుమతులతో సత్కరించారు. ఈకార్య క్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర, సిబ్బంది శోభన్ పాల్గొన్నారు.

## కురువ లింగమయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం

: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి

**హోళగుంద ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కురువ లింగమయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె గిరి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె చెందిన కురువ లింగమయ్య ను అధికార పార్టీ ఆగడలనుప్రశ్నించేందుకు పరిటాల సునీత సమీప బంధువులు రమేష్ సురేష్ కురువ లింగామయ్య ఇంటికి వెళ్లి దాడీ చేశారు దాడీ లో గాయపడిన కురువ లింగామయ్య ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు కూటిమి ప్రభుత్వం అధికారం వచ్చినా పది నెలల లో రాష్ట్రము లో హత్య రాజకీయలు చేస్తున్నారు రాష్ట్రము లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టార్గెట్ చేసి చంపడం అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం తప్ప ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ మీద దృష్టి పెట్టడం లేదు బిసి నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెందిన కురువ లింగమయ్య హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని వారి కుటుంబం ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమేండ్ చేశారు

## తుగ్గలిని కరువు మండలముగా ప్రకటించాలి

**తుగ్గలి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** జిల్లా అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలముగా ప్రకటించక పోవడం చాలా భాధాకరమని ఇప్పటికైన స్పంధించి వెంటనే కరువు మండలముగా ప్రకటించాలని వైకాపా జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విఏకర్లతో మాట్లాడుతు ఈ సంవత్సరం తుగ్గలి,రాతన, అమీనాబాద్,ఉప్పరపల్లి,తదితర గ్రామాలలోనే నల్లరేగడి పొలాల్లో రబీ కింద సాగుచేసిన పప్పుశెనగ, పత్తి,జొన్నచపంటలు పూర్తిగా దిగుబడి రాక రైతులు అప్పులో కూరుకొని పోయారన్నారు. కనీసం ఈ ప్రాంతానికి ఎలాంటి సాగునీరు లేదని మొత్తం వర్షదార పైనే ఆధారపడి రైతులు సాగు చేసుకుంటున్నారని, అయితే ప్రభుత్వం తుగ్గలి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కరువు మండలముగా ప్రకటించకపోతే రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆదేశాలతో ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు.

## వృద్దులకు, వితంతువులకు నూతన పించన్లు మంజూరు చేయాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలలోని వృద్దులకు,వితంతువులకు,వికలాంగులకు, ఒంటరి మహిళలకు వెంటనే నూతన పెన్స న్లను మంజూరు చేయాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు పూర్తి అవుతున్న ఇంతర వరకు నూతన పంచన్లను మంజూరు చేయలేదని దీంతో పించన్లకు అర్హులైన అన్ని వర్గాల వారు పించన్ల కొరకు ఎదురు చూస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రేషన్ కార్డులో మార్పులు చేర్పులు చేసేందుకు అవకాశం లేక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని కావున ప్రభుత్వం ఇప్పటికైన వెంటనే స్పంధించి నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద దశల వారిగా ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బి.రామకృష్ణ, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## కడమకుంట్లలో ఉత్సాహాంగా వృషభరాజుల బల ప్రదర్శన

**తుగ్గలి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో ఉగాధి పండుగ మరియు శ్రీశ్రీశ్రీచౌడేశ్వరీదేవి ఉత్సవాలలో భాగంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆరు పళ్ళ వృషభరాజుల బల ప్రదర్శనను నిర్వహించారు. మంగళవారం ఈ పోటీలను గ్రామ సర్పంచ్ మస్తాన్‌బీ,గౌరవ సలహాదారుడు సయ్యద్‌సుల్తాన్,మాజీ సర్పంచ్ పక్కీరప్ప, బాసాని రాంమోహాన్‌రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఈ పోటీలకు మొదటి బహుమతి మొదటి బహుమతి దాత సయ్యద్‌బుజ్జులు,సర్పంచ్ మస్తాన్‌బీ,గౌరవ సలహాదారుడు సయ్యద్ సుల్తాన్ రూ.40వేలు, రెండవ బహుమతి దాత ప్యాపిలి వడ్డె రాజులు రూ.30వేలు, మూడవ బహుమతి దాతలు రాంమోహాన్‌రెడ్డి,సురేష్, ఇస్మాఇల్, సర్వోత్తమ్, మహేష్ రూ.20వేలు,4వ బహుమతి దాతలు కలచట్ల సుంకప్ప,చాకలి శ్రీరాములు,రూ.10 వేలు, 5వ బహుమతి దాత కాయల రాజు విజేతలకు అందజేశారు.

## పెన్షనర్స్, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడిగా ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుడు

– మాజీ ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పాండురంగారావు

**ఆదోనిలీగల్, ఏప్రిల్01, ప్రభాతవార్త;**



వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ పెన్షనర్స్ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడిగా ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుడు పాండురంగారావును నియమించారు.ఈమేరకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాండురంగారావు కలిసి పూలమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. దీంతో కార్మికలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించారని, ఈ విషయాన్ని కార్మికులు మరిచిపోరాదని తెలియజేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్, ఉద్యోగసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పాండురంగారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నమ్మకం ఉంచి తనను ఎంపిక చేశారన్నారు. పెన్షనర్స్, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఎస్.గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే..మేడం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎక్కువ అమ్మినా, బెల్ ్ట షాపులకు అనధికార అనుమతులు ఇచ్చినా ఎక్సైజ్ డిపార్ ్టమెంట్‌కు నెలసరి మామూళ్లు కట్టబెట్టాల్సిందే. ఇది అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఏ ప్రభుత్వమున్నా ఇది జనరల్‌గా నడిచే సాంప్రదాయం. ఎంఆర్‌పి రేట్లతో పాటు బెల్ ్ట షాప్‌లకు అనుమతులు లేకుంటే రూల్స్ ప్రకారం షాపులను నిర్వహిస్తేకూడా సాదారణంగా తృణమో..ఫలమే ఆ డిపార్ ్టమెంట్‌కు ఇవ్వడం జరుగుతూనే వుంటుంది. ఎందుకంటే వాటర్ ప్యాకెట్లు, ఎక్కువ సంఖ్యలో బాటిల్స్ అమ్మడం తదితర కార్యకలాపాలు షాప్‌లో జరగుతుంటాయి కాబట్టి వారికి మామూల్లు ఇవ్వడం సాదారణం. అయితే ఇక్కడ ఇదంతా కుదరదంటూ మేడం సపరేట్ ఎజెండాను పెట్టేసారు. బెల్ ్టతో మాకు సంబందం లేదు...ఒక్కో షాపునుంచి నెలకు రూ.50వేలు ఇవ్వాల్సిందేనంటూ అనదికార ఆదేశాలు జారీచేసారు. బెల్ ్టలేదు, ఎంఆర్‌పి వాయ్‌లేషన్‌లేదంటే కుదరదు...మేం పొలిటికల్‌వాళ్ళకు డబ్బులు కట్టుకుని పోస్టింగ్‌కు వచ్చాం... నెల మామూళ్ల ఇవ్వాల్సిందే నంటూ ముక్కుపిండి మరీ వసూలు చేయడాన్ని వైన్ డీలర్లు తట్టుకోలేకపోతున్నారు.

**మామూళ్ల సరే... బాటిళ్లకూడానా...**

నెలసరి మామూళ్ళకు కమిట్‌మెంట్ అయినతర్వాత అంతటితో సరిపోతుందా అంటే ససేమిరా అంటున్నారు ఆ మేడం గారు. మళ్ళీ నెలలో కనీసంలో కనీసం రెండు, మూడు పర్యాయాలు ఒక వైన్ డీలర్‌కు ఫోన్లు చేసి మా సార్ వాళ్ల నంద్యాలనుంచి వచ్చారు. ఐఎస్‌లు, ఎఐఎస్‌లు అంటూ బాటిల్స్ కావాలని అదీకూడా బ్రాండెంట్ బాటిల్స్ కావాలంటూ ఫోన్‌కాల్స్ వస్తుండటంతో ఏమిచేయాలో దిక్కుతోచక డీలర్లు కుదేలవుతున్నారు. స్వయంగా మేడం ఫోన్‌చేసి బాటిల్స్ కావాలని అడుగుతుండటంతో హల్ మేడం, నమస్తే మేడం అంటూ సమాదానం చెప్పుకోలేక బాటిల్ ్సను సైతం ఇచ్చుకుంటాన్నామంటూ ఒక డోన్ పట్టణంలోని వైన్‌షాప్ డీలర్ తన ఆవేదనను వెల్లగక్కాడు. ఎక్కడా ఇటువంటి అధికారిని చూడలేదని ప్రతి నెల అదికారులు బాటిల్స్ అడుగుతారా మందు ఏమైనా తాగడానికా,,,అమ్ముకోడానికి అంటూ ఆ డీలర్ తలపట్టుకున్నారంటే ఏ స్థాయిలో ఆ మేడంనుంచి ఫోన్‌వస్తే భయకంపితులౌతున్నారో అర్థమైపోతోంది.

**భయమా... అదెట్లుంటది...డబ్బిచ్చివచ్చా...**

ఒకరిద్దరూ ఆనోటా...ఈనోటా మేడంను భయపెట్టించాలని చూసారు. రూల్స్ ప్రకారం వున్నప్పుడు షాప్ లైసెన్సులు ఇవ్వకుండా జాప్యం చేయడం ఎందుకని, బెల్ ్ట లేకుండా, ఎంఆర్‌పి విక్రయాలు జరుగుతుంటే ఇలా వ్యవహరిస్తే మీడియాకు చెప్తామని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఒకరిద్దరు వైన్ డీలర్లు పరోక్షంగా మేడంను ఉద్దేశించి అన్నారని తెలిసి ఆమె బాహాటంగానే చాలెంజ్ చేసారు. నన్ను భయపెడతారా...భయమేంటో ఎరుగని దాన్నినేను... డబ్బిచ్చి పోస్టింగ్‌కు వచ్చా...నన్నెవరూ ఏమి చేసుకోలేరంటూ దబాయిస్తుందంటే ఏ స్థాయిలో ఆమె అధికారదర్పాన్ని ప్రయోగిస్తుందో ఇట్లే అర్థమైపోతుంది.

**ఆ మేడంతో ఎవరికి నష్టం...మరి జోక్యం చేసుకునేవారెవరు:**

ఎక్సైజ్‌శాఖ వ్యవహారశైలి ఇదే తరహాలో కొనసాగితే వైన్‌డీలర్లు మాత్రమే నష్టపోరు. తద్వారా ఒక్కోషాపునుంచి ప్రతిరోజు కొనుగోలుచేస్తున్న మద్యం ప్రియుళ్ళతోపాటు వారితో ముడిపడ్డ ఆ కుటుంబాలు సైతం ఈ వ్యవహారశైలిలో బాగస్వాములు కావాల్సిందే. తద్వారా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకతప్పదు. మద్యం వ్యాపారంలో సిఎం చంద్రబాబును మొదలుకుని స్థానిక ఎంఎల్‌ఏ కోట్ల సూర్య సైతం స్పష్టమైన నిర్ణయింతోనే ఉన్నారు. బెల్ ్టను అనుమతించేదిలేదని నాణ్యమైన మందునే విక్రవయించాలని ప్రతి సభలోనూ చెప్తూనే ఉన్నారు. అయితే ఈ అధికారులు మాత్రం అవేవిపట్టించుకోకుండా మీకు మంచిపేరు వస్తే మాకేంటి లాభం అన్నట్టు వ్యవహరిస్తూ మాదిమాకు కావాల్సిందేనంటూ మామూళ్ళకు పడగలెత్తడంతో చెడ్డపేరు సైతం పొలిటికల్‌ప్లాట్‌కు మూటగట్టుకునే పరిస్థితి దాపురిస్తోంది. కావున డోన్ నియోజకవర్గంలో ఎక్సైజ్‌శాఖద్వారా వైన్‌డీలర్లు, మద ్యపానప్రియుళ్లు, వారితో ముడిపడ్డ కుటుంబాలనుంచి చెడ్డపేరు కూటమి ప్రభుత్వానికి రాకముందే సమగ్రమైన, లోతైన విచారణను చేసుకుని సరిదిద్దుకునే ప్రయత్నం చేసుకోవాలని పలువురు డోన్ నియోజకవర్గంలో కోరుతున్నారు.

# ఉపాధిహామీ లక్ష్యాలను సాధించండి



–జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం క్రింద ఈ ఆర్థికసంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఎంపిడిఓ, ఎపిడిలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో నుంచి ఉపాధిహామీ పనుల లక్ష్యప్రగతి సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగ జిల్లాకలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ఈఆర్థిక సంవత్సరం ఉపాధిహామీ క్రింద పశువులకు నీటితొట్లనిర్మాణం, సేద్యపునీటికుంటలు, పంటకాలువలను పునరుద్దరించడం, చెరువు, కుంటలను సమగ్రంగా అభివృది పరుచడం, ఉపాధివేతనదారుడి దినసరివేతనం పెంచడం, తదితర అంశాలపై దృష్టి సారించి ఇప్పటి నుంచే కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓ, ఎపిడిలను ఆదేశించారు. పశువుల మంద గుంపుగా ఉండే నీటి వసతి ఉన్న ప్రదేశాల్లో పశువులకు నీటి తొట్లపనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.నివాస్ పశువుల తొట్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటి తొట్ల నిర్మాణ పనులను ఈనెల 10వతేదీ లోగా పూర్తిచేయాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 2,300 సేద్యపు నీటికుంటల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు 20శాతం ఉపాధికూలీలు, సేద్యపునీటి కుంట పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్, సిల్ట్‌ట్రాప్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అవుట్‌లెట్ పననులకు మెటీరియల్ నిమిత్తంలేకుండ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9,560 కిలోమీటర్ల మేర పంటకాలువల పునరుద్దరణ పనులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంటకాలువ, ఫీడర్ , సప్లయిఛానల్ సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి వేతనదారులకు రూ.300 కూలీ గిట్టుబాటు అయ్యేలా పొడవు, వెడల్పు లోతుతో కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంటకాలువ పనులను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో 42చెరువులు, కుంటలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృతస్థాయిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ప్రకటించిన దినసరివేతనం పొందేందుకు ఖచ్చితమైన మార్కెట్లు ఇచ్చి పనులు చేయించేందుకు మేటీలు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రతి శుక్రవారం రోజుగార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించి మార్కెట్, దినసరి వేతనంపై ఖచ్చితమైన అవవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. ఉపాధిహామీ పథకం క్రింద గత ఆర్థికసంవత్సరంలో 75లక్షల పదిదినాలకు గాను74.75లక్షల పనిదినాలు పూర్తిచేసి 99.67శాతం సాధించామన్నారు. ఆళ్లగడ్డ, బండిఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ఎంపిడిఓలు వెనుకబడి ఉన్నారని కలెక్టరు తెలిపారు. 9850 కుటుంబాలు వందరోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతనదారునికి చెల్లించాల్సిన సరాసరి వేతనం రూ.249.90 పైసలు చెల్లించామని కలెక్టరు తెలిపారు. మంజూరైన 854 పశువుల షెడ్లకు గాను586 షెడ్లను పూర్తిచేశామన్నారు. మిగిలిన 268 వివిధదశల్లో ఉన్నాయన్నారు. మంజూరైన 1017 సిసిరోడ్లకు గాను 951 సిసిరోడ్లను పూర్తి చేశామన్నారు. 1399 ఫారంపాండ్‌ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టరు తెలిపారు. మంజూరైన 10,268 కిలోమీటరల పంటకాలువల పునరుద్దరణ పనులకు గాను 9415 కిలోమీటర్లు పూర్తిచేశామన్నారు. పండ్లతోటల అభివృద్ధికి మంజూరైన 2900ఎకరాల్లో 2331 ఎకరాల్లో అభివృద్ధి చేసినట్లు జిల్లా కలెక్టరు వివరించారు.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.6.09 కోట్లు



శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్01,ప్రభాతవార్త

శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జున స్వామి,అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండిల లెకి ్కంపు సోమవారంనాడు శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఆద్వర్యంలో లెక్కింపును నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే దేవస్థానానికి రూ.6,09,85,947/–ల నగదు రాబడిగా లబించింది.ఈ హుండి ఆదాయాన్ని భక్తులు గత 27 రోజులలో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండీలో 200 గ్రాముల 100 మీల్లిగ్రాముల బంగారు,6 కేజిల 200గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా యుఎస్ఏ డాలర్లు–990,సింగపూర్ డాలర్లు–10,మలేషియా రింగిట్స్–16,ఆస్ట్రేలియా డాలర్లు–30,యుకే పౌండ్స్–20,యుఏఈ దిర్హామ్స్–810,మెక్సికోపిసో–250,కెనాడా–130,డాలర్లు విదేశి కరెన్సి కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చెపట్టడం జరిగింది.ఈ హుండిల లెక్కింపులో,శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు,డిఈఓ ఆర్.రమణమ్మ,పలు విబాగాల అదికారులు,సిబ్బంది,మరియు శివసేవకులు పాల్గోన్నారు.

## పించనుల కోసం నేలకు 30వేల కోట్లుకుయపైగా ఖర్చు



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట కోసం మా నాయకుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఒక్క పించనుల కోసంనెలకు 30వేల కోట్లుదాగా ఖర్చు చేస్తున్నాడని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు.మంగళవారము యన్‌టిఆర్ భరోసా పించనలుకు కోవెలకుంట్ల పట్టణంలోని సంతపేటలో అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్న సూపరు సిక్సు పథకాలను అమలు చేస్తామని చెప్పారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చారిత్రాత్మకం

–తెలుగుదేశం నాయకులు

**రుద్రవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంగళవారం పంపిణీ చేయడం చారిత్రాత్మకం, ఒక శుభదినమని రుద్రవరం మండల పేరూరు గ్రామ తెలుగుదేశం పార్టీ యువనాయకులు రామ్‌నాథ్‌రెడ్డి, సింగరమణారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడమే టిడిపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఏడాదికి రూ.33,100కోట్లు పెన్షన్ లబ్దిదారులకు వ్యయం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రూ.1,65,500కోట్ల పెన్షన్ క్రింద పేదలకు వ్యయం చేసేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సిద్దంగా ఉన్నారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అందరిపార్టీ అని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న సిద్దాంతంతో ప్రజల గుండెల్లో శాశ్వతస్థానం సంపాదించడానికి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఆళ్లగడ్డ ఎంఎల్‌ఏ భూమాఅఖిలప్రియ కృషిచేస్తూ ప్రజాసంకల ్పమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార ్యకర్తలు, సచివాలయ సిబ్బంది, భూమా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటారుసైకిళ్లు ఢీ - ముగ్గురికి తీవ్రగాయాలు

**చాగలమర్రి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండలంలోని శెట్టివీడు గ్రామసమీపంలో కడపజిల్లా బాలాయపల్లెకు చెందిన వారు మోటారుసైకిలుపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మోటారుసైకిలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బాలాయపల్లెకు చెందిన సుబ్బరాయుడు, శివలక్ష్మి, బాలలింగమ ్మలు తీవ్రంగా గాయపడగా 108 అంబులెన్సులో స్థానిక కేరళ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన సుబ్బరాయుడును మెరుగైన వైద్యసేవలందించేందుకు ప్రొద్దుటూరుకు తరలించారు. విషయం తెలుసుకున్న చాగలమర్రి పోలీసులు వైద్యశాలకు చేరుకుని విచారణ చేపట్టారు.

## టెంకాయల వేలం పాటల్లో శ్రీరంగనాదజునికి తగ్గిన ఆదాయం

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తర్తూరు శ్రీరంగనాదజస్వామి జాతర సందర్భంగా శ్రీస్వామివారి సన్నిధిలో మంగళవారం దేవాలయ చైర్మన్ మందడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో స్వామి వారికి ఆదాయం భారీగా పెరిగ్గింది. నందికొట్కూరు పట్టణానికి చెందిన రాజేష్ టెంకాయాల వేలం పాట పాడి రూ.5,90,000లకు దక్కించుకున్నారు. అదే విధంగా కొబ్బెర చిప్పలకు నిర్వహించిన వేలం పాటలో కొణిదేల గ్రామానికి చెందిన బాలన్న రూ 2లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. కొణిదేల గ్రామానికి చెందిన రంగస్వామి లడ్డు వేలం పాటపాడి 1,05 000 లు దక్కించుకున్నారు. పై మూడింటిపై ఈ ఏడాది రూ. 8.95 లక్షలు వచ్చింది. తర్తూరు రంగనాదజస్వామి తిరుణాల చరిత్రలో ఎపుడు లేని విధంగా టెంకాయాలు,చిప్పలు, లడ్డుల వేలం పాటల్లో భారీగా ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో దొరబాబురెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, కమీటి సభ్యులు శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు రమణారెడ్డి, శ్రీనివాసగౌడు,తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించిన వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

–రసవత్తరంగా ముగిసిన బండలాగుడు పోటీలు

**రుద్రవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీరంగాపురంలో రెండురోజుల పాటు నిర్వహించిన వృషభరాజముల బలప్రదర్శన పోటీలు మన సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించాయి. రెండవరోజు పోటీలు రసవత్తరంగా సాగాయి. మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకుని పోలేరమ్మ తిరుణాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులు, ప్రజలు బోనాలతో జాతరగా అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం కేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలు నిర్వహించారు. రెండవరోజు రాష్ట్రంలోని వివిధప్రాంతాలు, ఇతర రాష్ట్రాల జిల్లాల నుంచి వచ్చిన ఏడు జతలకు బండలాగుడు నిర్వహించగా నువ్వానేనా అన్నట్లు రసవత్తరంగా సాగాయి. ఆద్యంతం ఉత ్కంఠత నడమ సాగాయి. గెలుపొందిన వృషభరాజములకు మొదటిబహుమతి రూ.50వేలు, రెండవబహుమతి రూ.40వేలు, మూడవబహుమతి రూ.30వేలు, నాలుగవ బహుమతి రూ.20వేలు, ఐదవబహుమతి రూ.10వేల నగదుబహుమతులను గ్రామసర్పంచ్ నారాయణరెడ్డి, డీలరు నరసింహారెడ్డి, గ్రామపెద్దలు జల్లివెంకటరమణ, సాయిరెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు బహుమతులను అందజేశారు. ఈ బండలాగుడు పోటీలను తిలకించడానికి మండలంలోని పలుగ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. హాజరైన వారికి నిరా ్వహకులు భోజనవసతి కల్పించారు. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ శిరువెళ్ల సిఐ వంశీధర్, రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ ఆదేశాలతో రుద్రవరం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**ఆదోని ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదోనిలో సైతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రతి వార్డులో బిజెపి నాయకులు సచివాలయ కార్యాలయ సిబ్బందితో సమన్వయంగా దగ్గరుండి సమీక్షించాలని బిజెపి శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి సూచించారన్నారు. ఈ నేపథ్యంలో 38వ వార్డు మరియు 39వ వార్డులలో బిజెపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా చితికిల పడిన పేద ప్రజల జీవితాల్లో బ్రతుకులపై ఆశలు నింపి తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగల శక్తి సామర్థ్యాలను ఇస్తుందని తెలిపారు. అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులు తదితరుల కుటుంబ పోషణకు ఆసరాగా ఉంటుంది అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా కార్యదర్శి రమాకాంత్, బిజెపి నార్త్ మండల కార్యదర్శి చంద్ర, నాయకులు శ్రీకాంత్, తాయన్న, లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పవన్ కుమార్, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్స్ పంపిణీ

**ఆదోని ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో నూతనముగా మంజూరైన కొత్త పెన్సెన్స్ను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ప్రకటించిన కొత్త పెన్షన్ మంజూరు విధానము వల్ల ఎవరికైనా దురదృష్టవశాత్తు భర్త చనిపోతే చనిపోయిన నెలలోపలనే భార్యకు పెన్షన్ రావడం వలన ఆ మహిళకు ఆర్థిక భరోసా కల్పించినట్లు అవుతుందని తద్వారా భర్తపోయి మానసికముగా కష్టములో ఉన్న మహిళ పెన్షన్ ద్వారా వచ్చే డబ్బులకు తోడుగా రేషన్ సరుకుల అందుబాటులో ఉంటే పిల్లలకు, రెండు పూటలా కడుపు నిండా బోజనము పెట్టుకోడానికి తోడ్పాటు అవుతుందని లలితమ్మ వివరించారు.ఈ సందర్భంగా కొత్త పెన్షన్ అందుకున్న మహిళలు చంద్రబాబు నాయుడు కి మరియు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి కి ధన్యవాదాలు తెలిపారు.బిజెపి సౌత్ జోన్ అధ్యక్షులు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షురాలు నూర్జహాన్,వీరన్న, సచివాలయం అడ్మిన్ నాగబాబు, సెక్రటరీలు లక్షుమన్న, హరిబాబు పాల్గొన్నారు.

## రైతు జాతీయ సదస్సును జయప్రదం చెయ్యండి

**హోళగుంద ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఏప్రిల్ 4వ తేదీన కర్నూల్ లో జరుగుతున్న రైతు జాతీయ సదస్సు జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం దేవనకొండ ఆస్పరి ఆదోని మీదుగా హోళగుందకు జీపు జాత చేరుకోవడం జరిగిందన్నారు బస్టాండ్ సర్కిల్లో రైతుల పడుతున్న కష్టాల గురించ కష్టాల గురించి వివరించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేంద్రయ్య కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య హోళగుంద సిపిఐ మండల కార్యదర్శి బి మారెప్ప పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది ముఖ్యమంత్రి అయ్యారు కానీ రైతులు కష్టాన్ని ఏ ముఖ్యమంత్రి కూడా తీర్చలేదని అన్నారు టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవి చేపట్టి దాదాపు సంవత్సరం అవుతుంది సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చారా కానీ ఒక్క ఆమె కూడా నెరవేర్చలేదన్నారు రైతులకు జాతీయ ఉపాధి పనిలో ఒక ఎకానికి వంద మంది కూలీలు చొప్పున ఏర్పాటు చేయాలని రైతులకు 60 సంవత్సరాలు నిండిన తర్వాత పింఛన్ పదివేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కృష్ణయ్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న సిపిఐ కార్యకర్తలు వెంకన్న యూసుఫ్ రజా నూర్ భాషా అశోక్ సిపిఐ మహిళ సంఘం నాయకురాలు భూలక్ష్మి వనిజమ్మ సేకుని బి నెహ్రూన్ బి కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**హోళగుంద ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**మండల కేంద్రమైన హోళ గుంద లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి ప్రభుత్వ జూనియర్ కళాశాల సి కేజీబీవీ పాఠశాలలో డి నాలుగు సెంటర్లో లో మార్చి నెల 17వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ ఒకటి వ తేదీ ప్రశాంతంగా ముగిసేయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 575 మంది విద్యార్థులకు గాను 561 విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారని మిగతా 14 మంది విద్యార్థులు పరీక్షలకు గైరహాజరయ్యారని వారు తెలిపారు

## రైతాంగ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి

– డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి

– సీపీఐ నాయకుల డిమాండ్

**దేవనకొండ, ఏప్రిల్01, ప్రభాతవార్త;** రైతాంగ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.తిమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం దేవనకొండలో ఏఐకేఎస్ ప్రచార జీపుజాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన కర్నూలులో నిర్వహించే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, రైతాంగ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని తీర్మానించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు రైతులు, రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైతు సంఘం నాయకులు వై.నాగేశ్వరరావు, ప్రసాద్, రాజన్న, దస్తగిరి, రామాంజనేయులు, వీరాంజి, రఫీ, శంకర్, కోదండ, శ్రీనివాసులు, నాగే ంద్ర, బలరాముడు, నరేష్, గోవింద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జేడీకి వినతి

**దేవనకొండ, ఏప్రిల్01, ప్రభాతవార్త;** రబీ సీజన్‌కు సంబంధించి దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డీవీఎంసీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో దేవనకొండ మండలంలో రైతులు రబీ పంటగా శనగ, వేరుశనగ, జొన్న, మిరప పంటలను సాగు చేస్తున్నారన్నారు. తక్కువ వర్షాభావ పరిస్థితుల్లో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. బోరుబావుల ద్వారా వేరుశనగ పంట సాగు పెద్ద సంఖ్యలో దాదాపు 4098 ఎకరాల్లోనూ, శనగ పంట 1200 ఎకరాల్లో, జొన్న పంట 1650 ఎకరాల్లో సాగు చేశారన్నారు. ఈ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటికైనా పున: పరిశీలన చేసి దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆయన కోరారు.

## పంచాయతీ కార్యదర్శిపై కేసు అన్యాయం

– ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నాయకులు

**దేవనకొండ, ఏప్రిల్01, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నేకల్ గ్రామ పంచాయతీ కార్యదర ్శి రాముడిపై కేసు నమోదు చేయడం అన్యాయమని ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ జిల్లా కార్యదర్శి గురుస్వామి, ఏపీ గ్రామ పంచాయతీ అసోసియేషన్ కోశాధికారి శేషన్న, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ఏఎస్ఐ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ స్థల కేటాయింపుపై మండల అధికారుల ఆదేశాల మేరకు గత నెల 28వ తేదీన గ్రామసభను ఏర్పాటు చేశారన్నారు. మధ్యాహ్నం గ్రామసభ అయిపోవడం జరిగిందని, సాయంత్రం గ్రామసభ టెంటు తొలగించడంలో ప్రతాప్ అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మరణించాడన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శిని బాధ్యుడిని చేస్తూ కేసులో ఇరికించడం తగదన్నారు. పంచాయతీ కార్యదర్శిపై నమోదు చేసిన కేసును తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తులకు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ

**గడివేముల, ఏప్రిల్01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో మంగళవారంనాడు మూల పెద్దమ్మ జాతర సందర్భంగా వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సోదరులు ఈపూరి పద్మనాభయ్య, పద్మావతి కాంప్లెక్స్ వారు చల్లని మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మావతి కాంప్లెక్స్ వారు మాట్లాడుతూ ఎండ వేడిమి అధికంగా ఉందని, ఈ నేపథ్యంలో శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతరకు వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన కార్యక్రమం ఎంతో సంతోషంగా కలిగించిందని ఆర్యవైశ్య సోదరులు ఈపూరి పద్మనాభయ్య, ఈపూరి మహేష్‌బాబు, శ్రీరామ్, సతీష్‌కుమార్, పెండేకంటి మనోజ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతమ్మ, స్వప్న, ప్రవల్లిక, రిషిత, నాని, బబ్లూ, పిల్లి దివ్య, సుభాష్, ఏకాంత్, హర్షిత, స్మైలీ, హనీ తదితరులు పాల్గొన్నారు.

## తైవాన్ స్ప్రేయర్లు పంపిణి

–వ్యవసాయ యాంత్రీకరణ సద్వినియోగం చేసుకోండి –ఏవో పవన్‌కుమార్

**వెలుగోడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం స్థానిక రైతు సేవా కేంద్రం నందు వెలుగోడు, అబ్దులాపురం గ్రామ రైతులకు తైవాన్ స్ప్రేయర్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పంపిణిచేశారు. వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ లబ్ధిపొందిన రైతులు 76శాతం మంది రైతులు మాత్రమే ఫార ్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తగిన రైతులు వెంటనే సంబంధించి రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులను ఏవో కోరారు. వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఇదే చివరి అవకాశం అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, గుంటిక, టీల్లర్‌లు, విత్తన గొర్రులు 50 శాతం సబ్సిడీ ఉన్నాయని వీటిని రైతులు సది ్వనియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవాకేంద్రం సిబ్బంది, రామలక్ష్మి, నాగమణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**హాలహర్వి, ఏప్రిల్01, ప్రభాతవార్త;** మండలంలో పదో తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో 441 మంది విద్యార్థులకుగానూ 434 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

## పెరుగుతున్న ఆటిజం

– ఏప్రిల్ 2 అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఆటిజం అంటే ఏమిటి? వయస్సుకు తగ్గట్టుగా పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల రాకుండా ఉండే పరిస్థితినే ఆటిజం అంటారు. ఇది ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఇతరులతో పరస్పర సంబంధం మరియు కమ్యూనికేషన్‌లో తీవ్రమైన లోపం ఉండటం దీని ప్రధాన లక్షణం. గత 15 సంవత ్సరాల్లో ఆటిజం ప్రబల్యత పెరుగుతుంది. 15 సంవత ్సరాల క్రితం ప్రతి 150 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం కనిపించేది. ప్రస్తుతం ప్రతి 30 మంది పిల్లల్లో ఒకరికి ఈవ్యాధి ఉన్నట్లు గుర్తుస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రజల్లో పెరుగుతున్న అవగాణ అంగీకారం మరియు అంగీకారం, బాల్య వికాస కేంద్రాలు అందుబాటులో పెరుగుదల.

**ఆటిజం లక్షణాలు ఏమిటి?:** మాట్లాడడంలో ఇబ్బంది, స్నేహితులను కలిగి ఉండలేకపోవడం, గుంపులో ఆటలలో పాల్గొనలేకపోవడం, బొమ్మలను పంచుకోవడంలో అసక్తిలేకపోవడం, కళ్లల్లోకి నేరుగా చూడలేకపోవడం, చేతి సంకేతాల ద్వారా కమ్యూనికేట్ చేయడంలో అంతరాయం. బొమ్మలను వరుసగా అమర్చడం, ఒకేపనిపై అసక్తి ఉండడం తదితరలు.

**ఆటిజం ఎందుకు వస్తుంది?:** ఇప్పటికి స్పష్టమైన కారణం తెలియలేదు. అయితే కొన్ని కారణాలు ఆటిజానికి దారితీసే అవకాశం ఉంది. జన్యుపరమైన పరిస ్థితులు మారుతున్న పర్యావరణ పరిస్థితులు, మూర్చవ్యాధి (ఎపిలెప్సీ) ముందస్తు ప్రసవం, గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల అధిక వయస్సు ఆటిజంతో సంబంధం ఉన్న ఇతర సమస్యలు 20 శాతం పిల్లలకు మూర్చ (సీజర్స్) వచ్చే అవకాశం, నిద్ర సమస్యలు అగ్రహపూటవేశం, అధిక ఉత్సాహం, మానసిక మూడ్ డిసార్డర్స్ అందోళన.

ఆటిజానికి చికిత్స ఏమిటి?: ప్రాధమిక ప్రవర్తన చికిత్స అనుసరించాలి. 50 శాతం పిల్లలకు సంబంధిత ప్రవర్తనా సమస్యలు నియంత్రణ కోసం మందులు అవసరం. తల్లిదండ్రుల శిక్షణ కార్యక్రమాలు ముఖ్యమైన భాగం. వారానికి 30–40 గంటల తల్లిదండ్రుల సహాయం చికిత్సలో కీలకం. ప్లాస్మా థెరపి, మిటమిన్ థెతరపీ, ప్రత్యేక డైట్ వంటి చికిత్సలు వైద్యపరంగా అమోదించబడలేదు కాబట్టి సిఫార్సు చేయబడదు. ఆటిజం పూర్తిగా నయం అవుతుందా? తాజా అధ్యాయనం ప్రకారం మూడు సంవత ్సరాల లోపు ఆటిజం గుర్తించి చికిత్స ప్రారంభిస్తే 10 శాతం పైగా పిల్లల్లో పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

పెద్దకడుబూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ ముందుకెళ్తున్నారని టిడిపి నాయకులు కంబదహాల్ నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు మునెప్పలు అన్నారు. మంగళవారం వృద్దులు, వికలాంగులకు పించన్లు పంపిణీ చేశారు. అలాగే బసలదొడ్డిలో మండల కన్వినర్ ఈరన్న, చిన్నకడుబూరులో గ్రామ అధ్యక్షులు నరసన్న,చిన్నతుంబళంలో వీరేష్‌గౌడ్, పెద్దకడుబూరులో టిడిపి సీనియర్ నాయకులు ఏసేపు,అంజి తదితర టిడిపి నాయకులు ఆయా గ్రామాల్లో పించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. మరోపక్క గ్రామీణ ప్రాంతాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాబోవు రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు వందశాతం అమలు చేసేందుకు సిఎం కృషి చేస్తున్నారన్నారు.

## రైతుల భూసమస్యలు పరిష్కరించడంలో తహశీల్దార్ విఫలం

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** రైతుల భూసమస్యలు పరిష్కరించడంలో తహశీల్దార్ గీతా ప్రియదర్శిని విఫలమయ్యారని సిపిఐ నాయకులు భాస్కర్‌యాదవ్,వీరేష్‌లు విమర్శించారు. మంగళవారం రైతుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక బస్టాండ్ ఆవరణలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో రీభూసర్వే చేపట్టిన సమయంలో రైతుల భూ సమస్యలు పెరిగిపోయాయని వాటిని పరిష్కరించుకునేందుకు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. సకాలంలో రైతుల సమస్యలను పరిష్కరించడంలో మండల తహశీల్దార్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోవడం సరికాదన్నారు. ఎప్పుడు సమస్యలు అప్పుడే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



**హాలహర్వి, ఏప్రిల్01, ప్రభాతవార్త;** బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు రూ.4 వేలు పింఛన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## 120కిలోల ఇసుక బస్తా పందెం విజేత ఇర్రిపోతుల సుధాకర్

**నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ఉగాది పండుగ సందర్భంగా సోమవారం సాయంత్రం నంద్యాల మండలం కానాల గ్రామంలోని ఎస్‌సికాలనీలో వెలసిన చెన్నకేశవస్వామి ఆలయం వద్ద 120కిలోల ఇసుక బస్తా పందెం నిర్వహించారు. విజేతకు రెండుతులాల వెండి, రూ.1500 నగదును బహుమతిగా అందజేశామని నిర్వాహకులు ఇర్రిపోతుల మార్కాపురం చెన్నయ్య, ఇర్రిపోతులచిన ్నచెన్నప్పలు మంగళవారం తెలియజేశారు. ఈ పోటీల్లో అరదేశిబుజ్జి, కొప్పులకేశాలు, ఇర్రిపోతుల సుధాకర్ అనే ముగ్గురు పాల్గొన్నారు. అరదేశిబుజ్జి 8రౌండ్లు పూర్తి చేయగా, కొప్పులకేశాలు మూడురౌండ్లు పూర్తి చేయగా, ఇర్రిపోతులసుధాకర్ 12రౌండ్లు పూర్తి చేసి విజేతగా నిలిచారు. విజేతకు నిర్వాహకులు రెండుతులాల వెండి రూ.1500 బహుమతిని అందించి అభినందించారు.

## ముగిసిన పది పరీక్షలు

**చాగలమర్రి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

చాగలమర్రి పట్టణంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజు సాంఘికశాస్త్రం పరీక్షతో పరీక్షలు ముగిశాయి. పరీక్షలు ముగియడంతో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా హాలుబయటకు వచ్చి ఆనందంతో కేరింతలు వేశారు.

# లబ్ధిదారుల ఇంటివద్దనే పెన్షన్ పంపిణీ..

- పశువుల త్రాగునీటి తొట్లకు శంకుస్థాపన చేసిన జె.నివాస్
- గ్రామసచివాలయకేంద్రాన్ని పరిశీలించిన ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్



**నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి** ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీచేయాలని జిలా ఇంచార్జి అధికారి, ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామ ఎస్టికాలనీలో, నంద్యాల పట్టణం విసికాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టరు జి.రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జె.నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద ప్రతినెల 1వతేదీ 7గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమాల్పురం గ్రామం బిసికాలనీలో వృద్ధ మహిళలతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఏ పథకాలు వస్తున్నాయి, ప్రతినెల పెన్షన్ తీసుకుంటున్నారా అని వివరాలు తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవతేదీన వృద్దులు, వితంతువులకు నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదన్నారు. అనంతరం జాతీయగ్రామీన ఉపాధిహామీ పథకం క్రింద పశువులకు తాగునీటి తొట్ల నిర్మాణపనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థికశాఖ కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలెక్టరు జి.రాజకుమారితో కలిసి భూమి పూజ చేశారు. అదే గ్రామంలో గ్రామసచివాలయాన్ని జె.నివాస్, జిల్లా కలెక్టరు సందర్శించారు. ప్రజలకు ఏ సర్వీసులు అందిస్తున్నారన్నది డిజిటల్ అసిస్టెంట్‌ను అడిగి జె.నివాస్ తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్నిరోజుల లోపల పరిష్కారమార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలను ప్రజలకు అందిస్తునా న్నరని స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, తదిఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం

- కన్నుల పండువగా పెద్దమ్మ జాతర
- జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**గడివేముల, ఏప్రిల్01, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలో మంగళవారం జాతర సందర్భంగా శ్రీ మూలపెద్దమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. గడివేముల గ్రామంలో ఎటు చూసినా డప్పుల చప్పులే కనబడ్డాయి. ఉమ్మడి జిల్లాల నుంచే గాక ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది. సోమవారం రాత్రి నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, పూల దండలు, నైవేద్యం, బోణలు వెంట తీసుకుని డప్పుల వాయిద్యాల నడుమ భక్తి శ్రద్ధలతో మూల పెద్దమ్మ ఆలయంకు చేరుకుని అమ్మవారికి వాటిని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో ఎస్.రామలింగారెడ్డి, ఆలయ ఫెస్టివల్ చైర్మన్ దేశం రమణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## మహిళలలు అన్ని రంగాల్లో రాణించాలి..

: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి..



**పాణ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆవరణంలో మహిళ కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు అలాగే గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి మిలిటరీ సుబ్బారెడ్డి పురుషోత్తం జయరాం రెడ్డి రాణమూర్తి లాయర్ బాబు కమలసింహారెడ్డి చాకలి నాగ మద్దిలేటి టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## యోగా ఫెడరేషన్ అఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడిగా.. అవినాష్‌శెట్టి బాధ్యతలు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః**
యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా ఎం అవినాష్‌శెట్టి మంగళవారం యోగా ఫెడరేషన్ అఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా యోగా సో ర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి కర్నూలులోని తమ కార్యాలయంలో అవినాష్‌శెట్టిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రం అభివృద్ధి కోసం అవినాష్‌శెట్టి చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. అనంతరం అవినాష్‌శెట్టి మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో భారతదేశ వ్యాప్తంగా యోగా క్రీడాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తారన్నారు. ప్రతిభగల యువ యోగా క్రీడాకారులను ప్రొత్సహించేందుకు తాను ఎల్లప్పుడు ముందుగా ఉంటానని పేర్కొన్నారు. తనను ప్రొత్సహించిన ఏషియన్ యోగా సంఘం అద్యక్షుడు అశోక్‌కుమార్ అగర్వాల్, నూతన అధ్యక్షుడు అనిరుథ్‌గుప్తాతో పాటు ప్రధాన కార్యదర్శి అభినవజోషి, ఉపాధ్యక్షులు మనోహార్‌కుమార్, అధ్యక్షులు సింహారాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు వర్మలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు కృతజ్ఞతలు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణానికి చెందిన కళాకారుడు ఎస్‌ఆర్‌ఎస్ ప్రసాద్ ఉగాది రోజు న ఉత్తమ కళా రత్న హంస అవార్డును అందుకున్నందుకు మంగళవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, భార్గవ్‌రాం దంపతులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఉగాది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఉత్తమ కళా రత్న హంస అవార్డును కళాకారుడు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ అందుకున్నారు. కార్యక్రమంలో బాల అకాడమి కరస్పాండెంట్ రవీ ంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం

–ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**
ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్నదని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక మఠిస్వామి మఠం వద్ద వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికసంక్షోభంలో ఉన్న సంక్షేమపథకాలకు ఇబ్బందిలేకుండ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అమలుకు ప్రత్యేక చొరవచూపుతున్నారన్నారు. ప్రజాసంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజాదరణ పొందుతున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు నరసప్ప, అట్టేకల్ బాబు, ముద్దురంగ, కొమ్మురామాంజనేయులు, రాజు, గుళ్యం రామాంజినేయులు, వన్నూరు వల్లి, బొగ్గుల ఈరన్న, రాము,అంజి, గుండన్న, జిలానీ, తదితరులు ఉన్నారు.

# రాజధాని లేని.. అనాధగా చేసిన వైసిపి ప్రభుత్వం

: చట్టసభలకు రాని వైసిపి నేతలకు జీతాలు ఎందుకు
: అసెంబ్లీకిరాకుండా జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు పారిపోతున్నారు



కోవెలకుంట్ల, ఏప్రిల్ 1,ప్రభాతవార్త



రాష్ట్రానికి రాజదాని లేకుండా అనాద అంధ్రప్రదేశ్ కావడానికి గత వైసిపి ప్రభుత్వమే కారణమని ప్రదాని మోడీ అశీస్సులు సహకారముతో రెండునర ఏళ్లలో అమరావతి నిర్మాణము తప్ప పూర్తి చేస్తామని రాష్ట్రరోడ్డు భవనాలు పెట్టుబడులు మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. మంగళ వారము నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో యన్‌టిఆర్ భరోసా పింఛనులను అయన వృద్దులు, వితంతువులకు, వికలాంగులకు, నడవులేని మంచానానికే పరిమితమైన వారికి ఇంటింటికి వెళ్లి అందించారు. అంతకు మునుపు అయన గ్రామానిక చేరుకోకగనే మండల పార్టి అద్యక్షలు, మద్దిలేటి, తెలుగు యువత అద క్షలు అబిరుచి మదు నేతృత్వంలో బారీ గజమాలతో స్వాగతము పలికారు.గ్రామానికి చేరుకుని వీదుల వెంట తిరుగుతుండగా వీదులన్ని అపరిశుబ్రతంగా కనిపించడముతో అక్కడి పంచాయితీ సెక్రటరీ సుబ్బారెడ్డిపై నిపులు చెలరేగారు. విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంనకు ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్సు పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛనులను అందిస్తున్నామని చెప్పారు. అలాగే ద్వీపము 2ను కూడా అందించామని చెప్పారు. అలాగే రైతులను పట్టి పీడిస్తున్న వైసిపి ప్రభుత్వం అనాలోచిత చర్యలను రద్దు చేవామన్నారు. ప్రజా సమస్యలు వినేందుకు 11 మంది వైసిపిఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారన్నారు.గతంలో చేసిన పాపాలు వెంటాడుతున్నాయని అసెంబ్లీని చూసి జగన్‌మోహన్‌రెడ్డి భయపడుతున్నారా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీకా రాకుండా ఎందుకు పారిపోతున్నారో ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాద్యత అయనకు ఏదా అంటు నిలదీశారు.అనంతము సచివాలయ సిబ్బందితో సమీక్ష చేశారు. ఉద్యానవన శాఖ అదికారితో మాట్లాడుతూ ఇక్కడ ఎన్ని ఎకరాల్లో ఉద్యానవన పంటులు సాగు చేయించారని ప్రశ్నించారు. దీనితో అమె సరిఅయిన సమాదానము చెప్ప లేక తెల్ల మొఖం వేశారు.అనంతరము పశుసంవర్దక శాఖ అదికారితో మాట్లాడుతూ అమడాల గ్రామంలో రోజుకు ఎన్ని లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని ప్రశ్నించగా సమాదానము రాక పోవడముతో మీరు అశాఖలో పని చేస్తున్నారా? లేక అలాగే ఇక్కడ ఎన్ని గేదులు,ఎన్ని అవులున్నామని ప్రశ్నించారు దీనికి అమె వద్ద ఎలాంటి సమాచారము లేదు. దీనితో మంత్రి అసహనము వ్యక్తం చేశారు ఒక మంత్రి ఒక గ్రామాలనికి వస్తున్నారంటే అన్ని శాఖలకు సంబందించిన సమాచారము ఎందుకు తీసుకురాలేక పోతున్నారని మండిపడ్డారు. అలాగే పంచాయితీ సెక్రటరీ పనితీరుపై కూడా మండిపడ్డారు,. ఈకార్యక్రమంలో అబిరుచి మదు,మండల పార్టి అద్యక్షలు మద్దిలేటి, పొట్టిపాడు సుబ్బారెడ్డి కాటిరెడ్డి మల్లికార్జునరెడ్డి బిజినవేముల పుశేనయ్య, రాదాకృష్ణ, సర్పంచు వెంకటేశ్వరరెడ్డి, బుచ్చన్న, చిన్నవెంకట సుబ్బారెడ్డి చెలమకూరి సుబ్బారెడ్డి,గాదంశెట్టి రమణయ్య, మంపిడిఓ వరప్రసాదు,ఈఓపిఅర్డి ప్రకాశ్ నాయుడు, తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి, ఎఈలు చెంచయ్య, సాయి, వెలుగు ఎపియం చంద్రశేఖరు, సిఐ హనుమంతునాయక్, డియస్‌పి ప్రమోద్ అన్ని శాఖలఅదికారులు పాల్గొన్నారు.

## రి సర్వే గ్రామాల్లో రైతులకు9(2) నోటీసులు ఇవ్వాలి

: అభ్యంతరాలు ఉంటే సెక్షన్ 11 నోటీస్ ద్వారా మొబైల్ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేయవచ్చు : ఆదోని సబ్ కలెక్టర్



**ఆదోని ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో భూమి యజమానులకు 9(2) నోటీసులోని విస్తీర్ణంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే, సెక్షన్11 నోటీస్ ద్వారా మొబైల్ మెజిస్ట్రేట్ వారికి అప్పీల్ చేసుకోవచ్చని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఉదయం ఆదోని మండలంలోని పైలట్ గ్రామంగా ఎన్నికైన పెసలబండ గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పరిశీలించేందుకు ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు 9(2) నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆదోని మండలంలో రీసర్వే పైలట్ ప్రాజెక్టుగా పెసలబండ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 1591.58 ఎకరాలు మరియు 474 ఖాతాలు ఉన్నాయని, ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏడు బృందాలను మరియు ఒక కమ్యూనికేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 20న ప్రారంభమైన రీసర్వే ప్రక్రియలో గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి చేసి, ప్రస్తుతం 9(2) నోటీసులను రైతులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూమి యజమాని భూమి యజమానులు నోటీసు నందు నమోదు చేసిన విస్తీర్ణములను సరిచూసుకొని ఏదైనా అభ్యంతరంలో ఉంటే మొబైల్ మెజిస్ట్రేట్ వారికి సెక్షన్ 11 నోటీసు ద్వారా అప్పీలు చేసుకోనగలరని సబ్ కలెక్టర్ సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, రీసర్వే ఉప తహశీల్దార్ పెద్దయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ ఈశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న శ్రీ చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్సవాలు

- శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి వడి బియ్యం సమర్పించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్1, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి గ్రామంలో శ్రీదేవి, భూదేవి, చెన్నకేశవస్వామి సమేత కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి అమ్మవారికి చీర, వడిబియ్యం సమర్పించడం జరిగింది. అనంతరం కుంకుమార్చన నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పండితులచే తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ, మండల టీడీపీ నాయకులు పి.వి.కుమార్‌రెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంటెద్దు బండి పందెం విజేతకు అర కిలో వెండి బహుకరించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః**
నగరంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో టీజీవి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంటెద్దు బండ్ల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో వెంకరటమణ కాలనీకి చెందిన హుశేని ఎద్దు మొదటిస్థానంలో నిలిచింది. రెండవస్థానంలో బంగారుపేటకు చెందిన మద్దిలేటి ఎద్దు. వెంకటరమణ కాలనీకి చెంది రఫీకి ఎద్దు మూడవస్థానంలో నిలిచింది. పోటీల అనంతరం గెలిచిన ఎద్దుల యజమానులకు మంత్రి టీజీ భరత్ ఆయన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. మొదటిస్థానంలో నిలిచిన హుశేని ఎద్దుకు మంత్రి టీజీ భరత్ అరకిలో వెండిని బహుమతిగా అందించారు. రెండవస్థానంలో నిలిచన ఎద్దుకు మార్కెట్ వ్యాపారస్థులు 15 తులాల వెండి, మూడవస్థానంలోనిచిన ఎద్దుకు మార్కెట్ కమిటీ 10 తులాల వెండిని బహుమతిగా ఇచా చ్చరు. ఉగాది పండుగ సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో టీజీవి ట్రేడ్‌యూనియన్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శేషగిరి శెట్టి, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు బాలయ్య, టిడిపి వార్డు నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## మూల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు



**గడివేముల, ఏప్రిల్01, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలో శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని మంగళవారం నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని, ఈ యేడాది మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు కళకళ్లాడాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్సీపీ నాయకులు గని ప్రతాపరెడ్డి, పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, బాలచెన్ని, నంద్యాల వెంకటేశ్వర్లు, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కౌతాళంకు వంద పడకల ఆసుపత్రి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు



**కౌతాళం, ఏప్రిల్01, ప్రభాతవార్త;**
త్వరలోనే కౌతాళంకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చినట్లు బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను ఆయన మంత్రికి వివరించారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు కౌతాళంకు వచ్చిన సమయంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలోనే కౌతాళంకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## కర్నూలు జిల్లా వాసుకి స్టేట్లో అవకాశం.

: ఎం వి బి ఎస్ స్టేట్ ఎగ్జిక్యూట్ మెంబర్గా కుమారస్వామి.
: వాల్మీకాకుల కోసం పోరాడుతా తలారి కుమారస్వామి .



**ఆదోని రూరల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**
ఎం వి బి ఎస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా మరియు కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎంబీఎస్ కర్నూలు జిల్లా హోలుగుందా మండలం ముగుమానగుంది గ్రామానికి చెందిన తలారి కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎం వి బిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తలారి కుమార స్వామి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వాల్మికులు ఎస్టీ సాధన లక్ష్యంగా పనిచేస్తానని వాల్మీకి కుటుంబ సభ్యులకు ఏ ఒక్కరికి సమస్య కుల పరంగా అందుబాటులో ఉండి పనిచేస్తానని వాల్మీకుల ముఖ్య లక్ష్యం ఎస్టీ రిజర్వేషన్ దేయంగా ప్రతి ఒక్క వాల్మీకి కుటుంబ సభ్యుల అందరూ కలిసి కలిసి ఆ లక్ష్యాన్ని సాధించుకుందామని కొనియాడారు.

## కొత్తూరులో ఎమ్మెల్యే దంపతుల పూజలు..

**పాణ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరీ చరిత రెడ్డి గౌరీ వెంకటరామిరెడ్డి దంపతులు పూజ నిర్వహించారు ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారి రామకృష్ణ ఆలయ మర్యాదతో స్వాతం పలికారు ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం పురస్కరించుకొని అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగిందన్నారు అనంతరం శాలువతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్ రెడ్డి అర్చకులు నారాయణస్వామి వీరస్వామి సురేష్ స్వామి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

